


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం


సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక




గురువారం 05-03-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 266 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## దంతాల్లో చిప్ పెట్టి.. ట్రాఫిక్ ట్రాక్ చేసి

### ఖమేనీ హత్యకు ఏడాదిగా నిఘా వర్గాల పక్కా ప్లాన్




న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): ఒక దేశ అధ్యక్షుడు ఎక్కడ ఉన్నాడు, అతను ఎక్కడికి వెళుతున్నాడు, ఏం చేస్తున్నాడు, అతని వెంట ఎవరున్నారు? అన్న వివరాలు తెలుసుకోవడం అంత సులభం కాదు. అదీ కూడా యుద్ధ సమయంలో, ప్రాణాలకు ఆపాయం ఉందన్న హెచ్చరికలు ఉన్నప్పుడు మరింత కష్టం. అయితే ఇరాన్ సుప్రీం లీడర్ అయాతొల్లా ఖమేనీని హతమార్చేందుకు ఈ లక్ష్యాన్ని చాలా సులభంగా నిర్వహించి వంద శాతం విజయం సాధించాయి అమెరికా–ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సీఐఏ, మొస్సాద్‌లు. వాటిని అంతే కచ్చితంగా అమలు చేశాయి వాటి వైమానిక దళాలు. అయితే ఖమేనీని హతమార్చడం అన్న ఆపరేషన్ వెనుక ఏండ్ల తరబడి నిఘా వర్గాలు చేసిన కృషి ఉంది. ఈ నిఘా నిన్నో మొన్నో ప్రారంభం కాలేదు. సంవత్సరాల నుంచి ఎంతో ఓపికగా కాచుకుని ఎట్టకేలకు 86 ఏండ్ల ఖమేనీపై దాడి చేసి చంపేశారు. ఖమేనీ హత్యకు సంబంధించి ఇప్పటికే పలు సిద్ధాంతాలు ప్రచారంతో ఉన్నాయి.

అందులో డెంటల్ చిప్ విధానం ఒకటి. ఇందులో దంత ట్రాకింగ్ పరికరాలు అమర్చడం నుంచి ఖమేనీ సన్నిహితులకు సంబంధించిన పుట్టు మచ్చలు సేకరించినట్టు సమాచారం. ట్రాఫిక్ కెమెరాలు, యాప్‌లు, చానళ్లు హ్యాకింగ్ చేయడం మరో విధానం. ముందుగా దంతాలను ఎలా ట్రాక్ చేసారో పరిశీలిస్తే.. ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ తమ డాక్టర్లు, దంత వైద్యులను ఎప్పటి నుంచో ఇరాన్‌లో మోహరించింది. ముఖ్యంగా మిలిటరీ వారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో వీరు తమ క్లినిక్‌లను తెరిచే వారు. వారు తమ దగ్గరకు వచ్చే ఇరాన్ మిలిటరీ అధికారులకు దంత చికిత్స సమయంలో ఇంప్లాంట్‌లలో రహస్యంగా చిప్‌లు కూడా పెట్టి అమర్చేవారు.

## పంచాయితీల్లో 'పంచాయితీ..'




న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): తెలంగాణ గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం మరో కొత్త ఆర్థిక సంక్షోభం నెలకొంది. పంచాయతీలకు చేపట్టిన నిధుల పంపిణీ కొత్త సమస్యలు తెచ్చి పెడుతోంది. అయితే ఇది కేవలం నిధుల సమస్య మాత్రమే కాకుండా.. పాత, కొత్త పాలకవర్గాల మధ్య ఉనికి చాటుకునే పోరాటంగా మారింది.

తెలంగాణ పల్లెల్లో నిధుల మంట

తెలంగాణలోని గ్రామ పంచాయతీల్లో 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల పెద్ద పరిపాలనాపరమైన చిక్కుముడిగా మారింది. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సుమారు రూ. 1,034 కోట్ల నిధులు పల్లెల్లో సంతోషాన్ని నింపాల్సింది పోయి, పాత–కొత్త సర్పంచుల మధ్య చిచ్చు పెట్టాయి. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో డ్రైనేజీలు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు వంటి పనులు చేపట్టిన పాత సర్పంచులు, అప్పట్లో బిల్లులు రాక అప్పులపాలయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ. 1,000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఈ పాత బకాయిలను వెంటనే చెల్లించాలని, ఇప్పుడు వచ్చిన నిధులు తమ హక్కు అని వారు భీష్మించుకు కూర్చున్నారు. మరోవైపు, అప్పుడే ఎన్నికల్లో గెలిచి ఉత్సాహంగా ఉన్న కొత్త సర్పంచులు.. తమ పదవీ కాలం ప్రారంభంలోనే నిధులన్నీ పాత బాకీలకే పోతే, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చాలని ప్రశ్నిస్తున్నారు. ఊరి అభివృద్ధి కోసం కొత్త పనులు చేపట్టకుండా కేవలం పాత అప్పులు తీర్చడానికే తాము పదవుల్లో ఉన్నామా అంటూ వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ఐఎంఎఫ్ స్పందన

### యుద్ధ ప్రభావంపై అనిశ్చితి




## బిస్కెట్లు ఆశ చూపి.. బాలికపై వ్యక్తి అత్యాచారయత్నం?




## బిడ్డకు జన్మనిచ్చిన మైనర్ బాలిక.. వెలుగులోకి విస్తుపోయే నిజాలు




## అగ్నిగుండంలో పడిపోయిన భక్తులు.. పది మందికి తీవ్ర గాయాలు




## పెహల్గామ్ ఉగ్రదాడి

### చైనా సాయం కోరిన ఎన్ఐఏ కోర్టు




## ఇరాన్ సుప్రీం నేతగా మోజ్తాబా ఎన్నిక




## టీచర్ల జీతాలకు కోత?.. విద్యా కమిషన్ సిఫార్సుపై ప్రభుత్వం క్లారిటీ




## ఇరాన్ దాడులతో భారత్‌కు గ్యాస్ సరఫరా

### తగ్గించినట్లు ప్రకటించిన ఖతార్




న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): ఇరాన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో ఉత్పత్తి నిలిచిపోవడంతో భారత్‌కు చేయాల్సిన లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్(ఎల్ఎన్‌జీ) సరఫరా తగ్గించినట్లు ఖతార్ వెల్లడించింది. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతల వల్ల భారత ఎల్ఎన్‌జీ సరఫరాకు ముప్పు ఉందని ఖతార్ ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్‌జీ ఉత్పత్తిదారు అయిన ఖతార్ ఎనర్జీ తన స్థావరాలపై ఇరాన్ డ్రోన్ దాడుల తర్వాత ఎల్ఎన్‌జీ ఉత్పత్తిని నిలిపివేసింది. దీంతో భారతీయ కొనుగోలుదారుల కాంట్రాక్ట్ షిప్‌మెంట్‌లపై ప్రభావం ఉంటుందని, అనుకున్న విధంగా సరఫరా చేయడంలో అంతరాయం ఏర్పడుతుందని వెల్లడించింది.

భారత దిగుమతులపై ప్రభావం

భారత్ ఏటా దాదాపు 27 మిలియన్ టన్నుల ఎల్ఎన్‌జీని దిగుమతి చేసుకుంటుంది. మొత్తం దిగుమతుల్లో ఖతార్ 40 శాతం వాటా కలిగి ఉంది. విద్యుత్, ఎరువుల ఉత్పత్తి, సీఎన్‌జీ పంపిణీ, వంట గ్యాస్ నెట్‌వర్క్‌లకు ఎల్ఎన్‌జీ కీలకమైన ఇంధనం. ఖతార్ నుంచి సంవత్సరానికి 8.5 మిలియన్ టన్నుల ఎల్ఎన్‌జీ కోసం ఒప్పందాలు చేసుకున్న పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ, గెయిల్ (ఇండియా), ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) సంస్థలు సరఫరా అంతరాయంపై ప్రకటన విడుదల చేశాయి. ఈ పరిస్థితుల్లో వినియోగదారులకు సీఎన్‌జీ సరఫరాను కొనసాగిస్తామని స్పష్టం చేశాయి. అయితే, ఎదురయ్యే కొరతను నివారించేందుకు పరిశ్రమలకు చేసే ఎల్ఎన్‌జీ డెలివరీలను 10–30 శాతం మేర తగ్గించనున్నట్లు పేర్కొన్నాయి.

కంపెనీలు ఇప్పుడు డిమాండ్‌ను తీర్చడానికి స్పాట్ మార్కెట్ కొనుగోళ్లను అన్వేషిస్తున్నాయి, కానీ వీటి ధరలు రెట్టింపు అయ్యాయి. ప్రస్తుతం ఎల్ఎన్‌జీ మిలియన్ బ్రిటిష్ థర్మల్ యూనిట్ ధర 25 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇది టర్మ్ కాంట్రాక్ట్ రేట్ల కంటే దాదాపు రెండు రెట్లు అధికం.

## విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం

- అగ్నిప్రమాద నియంత్రణ మార్పులు
- జాతీయ నిబంధనల అమలు
- ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి
- 21--30 రోజుల్లో అనుమతులు
- నిబంధనల ఉల్లంఘనకు సీజ్ చర్యలు




## తెలంగాణలో జనాభా లెక్కల సేకరణ

## మే 11 నుంచి ఇళ్ల గణన ప్రారంభం



- రేవంత్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- సీఎస్ కె. రామకృష్ణారావు మార్గదర్శకాలు
- పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో జనగణన
- మొబైల్ యాప్ ద్వారా డేటా నమోదు
- సెల్ఫ్–ఎన్యూమరేషన్ సౌకర్యం
- ఒక్క ఇల్లు కూడా మినహాయింపు కాదు
- గణకులు, పర్యవేక్షకులకు శిక్షణ
- డేటా భద్రతకు ప్రత్యేక చర్యలు

న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం)

కేంద్రం దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన జనగణన ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలో మొదటి దశ పనులను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు రేవంత్ ప్రభుత్వం రెడీ అవుతోంది. మే 11 నుంచి జూన్ 9 వరకు రాష్ట్రంలోని ప్రతి ఇల్లు, కట్టడాల వివరాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తాజాగా అధికారులను ఆదేశించారు. మంగళవారం సెక్రటేరియట్‌లో అన్ని శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన.. కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. జనాభా లెక్కల విభాగం రాష్ట్ర సంచాలకురాలు భారతీ హోళికెరితో కలిసి ఆయన ఇళ్ల లెక్కింపు ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు.

మిగతా 2 లో

## 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

- కేంద్రం కీలక ఆదేశాలు
- వేసవి దృష్ట్యా నిర్ణయం
- తెలంగాణలో సన్నబియ్యం
- నిల్వలపై సందేహాలు
- డీలర్లకు ఇబ్బందులు
- థంబ్ -సర్వర్ సమస్యలు




## మొన్న పునర్విక.. నేడు అశ్వత్..

### రూ.26 కోట్ల ఇంజెక్షన్ అవసరం

- అరుదైన వ్యాధితో పోరాటం
- జోల్గెన్స్మా ఒక్కటే పరిష్కారం
- క్రౌడ్ ఫండింగ్ ప్రారంభం
- దాతల సహాయంపై ఆశలు
- ప్రభుత్వ జోక్యం అవసరం
- కాలంతో పోటీగా తల్లిదండ్రులు



# ఐఎంఎఫ్ స్పందన యుద్ధ ప్రభావంపై అనిశ్చితి

న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మంగళవారం స్పందించింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం ఎంత మేర ఉంటుందనే దానిపై ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రాంతంలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. పరిణామాలను ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. అయితే, ఇప్పటికిప్పుడు ఈ యుద్ధం వల్ల పశ్చిమాసియాతో పాటు ప్రపంచ ఆర్థికవ్యవస్థపై కలిగే ఆర్థిక నష్టాలను అంచనా వేయలేమని, అలా చేస్తే తొందరపాటు అవుతుందని అభిప్రాయపడింది. వాణిజ్యం, ఆర్థిక కార్యకలాపాలకు అంతరాయాలు, ఇంధన ధరల పెరుగుదల, ఆర్థిక మార్కెట్లలో అస్థిరతలను గమనించాం. పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో ఇప్పటికే అనిశ్చితిలో ఉన్న ప్రపంచ ఆర్థికవ్యవస్థపై మరింత ఒత్తిడి ఉంటుందని, యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందనే దాన్ని బట్టి నష్టం ఉంటుందని తెలిపింది. ఇప్పటికే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల ప్రపంచ ఆర్థికవ్యవస్థ కష్టాల్లో ఉంది. ఇప్పుడు మరో యుద్ధం వల్ల అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం పెరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రపంచ సరుకు రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, ఫలితంగా రవాణా ఖర్చులు పెరిగి, సరఫరా కుంటుపడుతుందని ఐఎంఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. గ్లోబల్ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున నిధులను సురక్షిత సాధనాలకు తరలిస్తారని, దీనివల్ల స్టాక్ మార్కెట్లలో నష్టాలు పెరుగుతాయని అభిప్రాయపడింది.

# ఇరాన్ దాడులతో భారత్‌కు గ్యాస్ సరఫరా తగ్గించినట్లు ప్రకటించిన ఖతార్

మొదటి పేజీ తరువాయి

హోర్ముజ్ జలసంధి–సరఫరా ఇబ్బందులు

ప్రపంచ ముడి చమురు, ఎల్ఎన్‌జీలో ఎక్కువ భాగం ప్రయాణించే కీలకమైన షిప్పింగ్ మార్గం హోర్ముజ్ జలసంధి దాడుల కారణంగా మూతబడింది. భారత ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో దాదాపు 60 శాతం, ముడి చమురు దిగుమతుల్లో దాదాపు సగం ఈ చోక్ పాయింట్ ద్వారా రవాణా అవుతాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రమాదం మరింత పెరుగుతుంది.

ఆర్థిక, పారిశ్రామిక చిక్కులు

ప్రధానంగా దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీ ఫీడ్‌స్టాక్‌పై ఎక్కువగా ఆధారపడే మనదేశ ఎరువుల రంగం, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగితే అధిక ఖర్చులు, తీవ్ర సరఫరా కొరతను ఎదుర్కోవలసి వస్తుంది.

అలాగే, గ్యాస్ ఆధారిత పరిశ్రమలు ఇన్‌పుట్ ఖర్చు ఒత్తిళ్లను ఎదుర్కొనవచ్చు. తద్వారా ఉత్పత్తి తగ్గిపోవచ్చు. అయితే ప్రభుత్వం, కొనుగోలుదారులు సరఫరా వనరులను ఇతర మార్గాల నుంచి సేకరించేందుకు ప్రయత్నించనున్నారు.

# విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం

న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): ఏపీ శాసనసభలో విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లును హోంమంత్రి వంగలపూడి అనిత ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ అగ్నిప్రమాద నివారణ చర్యలకు సంబంధించిన చట్టంలో మార్పులు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఆధునిక భవన నిర్మాణాలు, బహుళ అంతస్తుల భవనాలు రావటంతో మార్పులు అవసరమైనట్లు చెప్పారు. ఈ సవరణ ద్వారా భవన నిర్మాణ అనుమతులను జాతీయ నిబంధనల మేరకు సవరించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అగ్నిమాపక పరికరాలు లేని భవనాలపై జరిమానాలను భారీగా పెంచుతున్నట్లు తెలిపారు. నిర్దేశిత కాలపరిమితి ప్రకారం అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, అగ్నిమాపక పరికరాల ఆధునీకరణకు ప్రాధాన్యం ఇచ్చేలా చట్టంలో సవరణ చేసినట్లు హోంమంత్రి స్పష్టం చేశారు.

వాణిజ్య, పారిశ్రామిక, నివాస భవనాలకు ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి: వాణిజ్య, పారిశ్రామిక, నివాస భవనాలకు ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి చేస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. బహుళ అంతస్తుల భవనాల్లో అత్యవసర మార్గాలు, అగ్నిమాపక పరికరాలతో పాటు తగిన సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అనిత పేర్కొన్నారు. సిబ్బందికి నిరంతర శిక్షణ ఇవ్వడం, ఆధునిక రక్షణ విధానాలపై అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. భవన నిర్మాణ అనుమతులు 21 నుంచి 30 రోజుల్లో మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే భవన ప్రాంగణాన్ని సీజ్ చేసే చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత హెచ్చరించారు.

# 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన: దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.

సమస్యలు: ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు.. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15–20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.

# బిస్కెట్లు ఆశ చూపి.. బాలికపై వ్యక్తి అత్యాచారయత్నం?

న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): బాలికల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఏన్కూర్ ఎస్సై సంధ్య తెలిపారు. గ్రామాల్లో చిన్నారి బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం జరుగుతుంది. బిస్కెట్ ప్యాకెట్లు ఏరా చూపి చిన్నారి బాలికల పట్ల అఘాయిత్యానికి పాల్పడి పోలీస్ స్టేషన్‌లో కూడా కేసులు నమోదు కావడం జరుగుతుందని ఆమె తెలిపారు. తమ పిల్లలు ఆటలాడుకోవడానికి బయటకు వెళ్లిన సందర్భంలో వారు క్షేమంగా ఆటలాడుకునే విధంగా అప్రమత్తమై ఉండాలని ఎస్సై సంధ్య తెలిపారు. ఇటీవల మండల పరిధిలో ఓ గ్రామంలో 65 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి చిన్నారి బాలికకు బిస్కెట్లు ఇస్తానని నమ్మబలికి బాలికపై అఘాయిత్యానికి పాల్పడేందుకు ప్రయత్నించగా.. స్థానికుల కంటపడ్డాడు. ఈ క్రమంలో ఆ వ్యక్తిని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆ వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై సంధ్య అన్నారు. మండలంలో ఎక్కడైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సంధ్య తెలిపారు.

# బిడ్డకు జన్మనిచ్చిన మైనర్ బాలిక.. వెలుగులోకి విస్తుపోయే నిజాలు

న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా స్కానింగ్ సెంటర్‌లో ఓ మైనర్ బాలిక బిడ్డకు జన్మనిచ్చిన సంఘటనపై విస్తుపోయే నిజాలు వెలుగు చూస్తున్నాయి. జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన బాలిక, తన అమ్మమ్మ ఊరికి చెందిన తన వయసే ఉన్న బాలుడితో ఎస్ఎస్సీ పరీక్షలు రాశారు. ఈ సమయంలోనే వారిద్దరికీ పరిచయం ఏర్పడింది. ఆ పరిచయాన్ని ప్రేమగా మార్చుకున్నారు. ఆ బాలిక ఎస్ఎస్సీ ఉత్తీర్ణత అనంతరం జిల్లాలోని ఒక కేజీబీవీలో చేరి ఇంటర్ చదువుతోంది. ఈ క్రమంలో సెలవు రోజుల్లో బాలిక తన అమ్మమ్మ వాళ్ళ ఊరికి వెళ్ళినప్పుడు.. వారి ఇంట్లో తల్లిదండ్రులు లేనప్పుడు బాలుడు, బాలిక ఏకాంతంగా గడిపేవారు అని సమాచారం.

ఈ క్రమంలో బాలిక గర్భం దాల్చినట్లు ప్రచారం జరుగుతోంది. తను చదువుతున్న కేజీబీవీలో విషయం బయటకు రాకుండా ఉండటానికి ఆ బాలిక వదులుగా ఉండే దుస్తులు, గర్భం దాల్చిన విషయం బయటకు కనిపించకుండా ఉండేందుకు గట్టి పట్టీలను కట్టుకునేది అని తెలుస్తోంది. వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో నేను ఆరోగ్యంగానే ఉన్నాను. నాకు ఎలాంటి సమస్యలు లేవు.. తదితర మాటలతో వైద్య పరీక్షలు చేయించుకునేది కాదు అని సమాచారం. బాలికల ఆరోగ్య విషయాలను ఈ నెల నెల పరీక్షించి నివేదికలను ఉన్నత అధికారులకు పంపవలసిన కేజీబీవీ సిబ్బంది బాలిక పరిస్థితిని అంచనా వేయకపోవడం వారి నిర్లక్ష్యం స్పష్టం చేస్తోంది. విద్యార్థిని గర్భం దాల్చడానికి కారణాలపై నాగర్ కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నారు.

## అగ్నిగుండంలో పడిపోయిన భక్తులు..

# పది మందికి తీవ్ర గాయాలు

న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): ఎన్నో ఏళ్లుగా వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగించే క్రమంలో పెద్ద మొత్తంలో భక్తులు అగ్నిగుండంలో పడిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ షాకింగ్ సంఘటన ఉమ్మడి నల్గొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో జరుగుతున్న శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాల్లో చోటు చేసుకుంది. స్వామివారి కల్యాణోత్సవం అనంతరం నిర్వహించిన అగ్నిగుండం కార్యక్రమంలో ఊహించని విధంగా తొక్కిసలాట జరగడంతో భక్తులు నిప్పుల గుండంలో పడిపోయారు. ఈ హృదయ విదారక ఘటనలో సుమారు పది మంది భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.మహాశివరాత్రి ఉత్సవం అనంతరం పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా చేశారు. ఇందులో భాగంగా బుధవారం తెల్లవారు జామున 4 గంటలకు భక్తులు భక్తిశ్రద్ధలతో అగ్నిగుండం దాటే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగిపోయింది. అగ్నిగుండం దాటుతున్న సమయంలో వెనుక ఉన్న వారు ఒక్కసారిగా ముందుకు తోయడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఒకరినొకరు నెట్టుకోవడంతో అగ్నిగుండం దాటుతున్న వారు నియంత్రణ కోల్పోయి నేరుగా నిప్పుల కుప్పలో పడిపోయారు. పోలీసుల, స్థానికులు సమయస్ఫూర్తితో తప్పిన ప్రమాదం..ఈ ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు, స్థానికులు వెంటనే స్పందించి.. తమ ప్రాణాలకు తెగించి నిప్పుల్లో పడిపోతున్న భక్తులను బయటకు లాగారు. పోలీసుల అప్రమత్తతతో పెద్ద ప్రాణాపాయం తప్పినప్పటికీ, పది మంది భక్తులు నిప్పుల్లో పడి గాయపడ్డారు. బాధితులను హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. భక్తి పారవశ్యంలో ఉన్న భక్తులు ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# మొన్న పునర్విక.. నేడు అశ్వత్.. రూ.26 కోట్ల ఇంజెక్షన్ అవసరం

న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): తెలుగు రాష్ట్రాల్లో అరుదైన, అత్యంత ఖరీదైన వ్యాధుల బారిన పడుతున్న పసిపిల్లల సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. మొన్న చిన్నారి పునర్విక 'స్పైనల్ మస్కులర్ అట్రోఫీ' తో పోరాడి, దాతల సహాయంతో ప్రాణాలు నిలుపుకున్న వార్త మరువకముందే.. నేడు కర్నూలుకు చెందినా అశ్వత్ అనే మరో చిన్నారి డ్యూచెన్ మస్క్యులార్ డెస్ట్రోఫీ ప్రాణాంతక సమస్యతో మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ వ్యాధి సోకిన పిల్లల్లో కండరాలు క్రమంగా బలహీనపడి, వారు కదలలేకపోవడమే కాకుండా, చివరికి శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా మారుతుంది. ఈ వ్యాధికి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన 'జోల్గెన్స్మా' అనే ఇంజెక్షన్ ఒక్కటే ఏకైక పరిష్కారం. అయితే దీని ధర అక్షరాలా రూ. 26 కోట్లు. అమెరికా నుండి దిగుమతి చేసుకోవాల్సిన ఈ మందు కోసం కోట్లాది రూపాయలు సమకూర్చుకోవడం ఆ మధ్యతరగతి కుటుంబానికి తలకు మించిన భారమే కాదు, ఊహకు కూడా అందని అసాధ్యమైన పనిగా మారింది. రెండేళ్ల లోపు ఈ ఇంజెక్షన్ ఇస్తేనే ప్రాణాలు నిలుస్తాయని వైద్యులు హెచ్చరిస్తుండటంతో, అశ్వత్ తల్లిదండ్రులు ప్రతి నిమిషం మృత్యువుతో పరుగు పందెం చేస్తున్నారు.

ఈ భారీ మొత్తాన్ని సేకరించడం కోసం సోషల్ మీడియా వేదికగా ఇప్పటికే పెద్ద ఎత్తున 'క్రౌడ్ ఫండింగ్' ప్రచారాలు మొదలయ్యాయి. గతంలో పునర్విక, ఇతర పిల్లల విషయంలో సెలబ్రిటీలు, ప్రవాస భారతీయులు, సామాన్య ప్రజలు స్పందించిన తీరును గుర్తుచేసుకుంటూ అశ్వత్ తండ్రి కన్నీరుమున్నీరవుతున్నారు. "మా బిడ్డను కాపాడుకోవడానికి మా దగ్గర ఉన్న ఆస్తులన్నీ అమ్మినా కనీసం ఒక శాతం ఖర్చు కూడా రాదు, కేవలం మీ అందరి దాతృత్వమే మా అబ్బాయిని బతికించగలదు" అంటూ ఆయన చేస్తున్న అభ్యర్థనలు నెటిజన్ల మనసులను కలచివేస్తున్నాయి. ప్రభుత్వం ఇటువంటి అరుదైన వ్యాధుల విషయంలో స్పందించి, మందులపై దిగుమతి సుంకాలు, పన్ను మినహాయింపులు ఇవ్వడమే కాకుండా, బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించేలా ఒక శాశ్వత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. అశ్వత్ ప్రాణం ఇప్పుడు దాతల ఉదారతపై ప్రభుత్వం చూపే చొరవపై మాత్రమే ఆధారపడి ఉంది. ఒక్కో రూపాయి కలిస్తేనే ఆ చిన్నారికి పునర్జన్మ లభిస్తుందని నెటిజన్స్ చెబుతున్నారు.

# తెలంగాణలో జనాభా లెక్కల సేకరణ మే 11 నుంచి ఇళ్ల గణన ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

ఇక ఈసారి జనాభా లెక్కల సేకరణలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకోబోతోంది. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఈ ప్రక్రియను పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో కొనసాగించనున్నారు. క్షేత్రస్థాయిలో డేటా సేకరించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ అప్లికేషన్‌ను సైతం వినియోగించనున్నారు. జనభాను లెక్కించే సిబ్బంది నేరుగా తమ స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా వివరాలను నమోదు చేస్తారు. దీనివల్ల సమాచారం అత్యంత వేగంగా, కచ్చితత్వంతో కేంద్రీకృత వ్యవస్థకు చేరుతుంది. ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా, పౌరులు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునే సెల్ఫ్-ఎన్యూమరేషన్ సౌకర్యాన్ని సైతం సర్కార్ ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మే 11కి 15 రోజుల ముందే ప్రారంభమవుతుందని సీఎస్ కె. రామకృష్ణారావు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వివరాల సేకరణ సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదని కలెక్టర్లను సీఎస్ హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం భౌగోళిక సరిహద్దులను పక్కాగా నిర్ధారించుకోవాలన్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ఇల్లు, నివాసం, మారుమూల కుగ్రామం లేదా పట్టణ మురికివాడను కూడా ఈ జాబితా నుంచి మినహాయించకూడదన్నారు. ప్రతి కట్టడం వివరాలు తప్పనిసరిగా రికార్డుల్లోకి ఎక్కాలని సీఎస్ స్పష్టం చేశారు. ఈ భారీ కార్యక్రమం విజయవంతం కావడానికి గణకులు, పర్యవేక్షకులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి అధికారుల నుంచి గ్రామస్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరి బాధ్యతలను రాష్ట్ర సంచాలకురాలు భారతీ హోళికెరి వివరించారు. డేటా సేకరణ కోసం రూపొందించిన మొబైల్ యాప్‌ల పనితీరు, బ్యాకెండ్ పర్యవేక్షణ విధానాలు, డేటా భద్రతకు సంబంధించి అనుసరిస్తున్న అధునాతన డిజిటల్ వ్యవస్థల గురించి ఆమె ప్రజెంటేషన్ ఇచ్చారు. సాంకేతికతను జోడించడం ద్వారా జనాభా లెక్కల సేకరణలో పారదర్శకత పెరుగుతుందని.. భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు ఇది ఎంతగానో దోహదపడుతుందని అధికారులు చెబుతున్నారు.

# పంచాయితీల్లో 'పంచాయితీ..' తీర్చేదెవరు?

మొదటి పేజీ తరువాయి

అధికారులకు కత్తిమీద సాము: ఈ ఉద్రిక్తతల మధ్య పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క జారీ చేసిన ఆదేశాలు అధికారులకు కత్తిమీద సాములా మారాయి. వచ్చిన నిధులతో ప్రాధాన్యత క్రమంలో పాత బిల్లులను క్లియర్ చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల వంటి అత్యవసర మౌలిక వసతుల నిర్వహణకు కూడా నిధులు అత్యవసరం. కేంద్రం నుంచి అందాల్సిన వేల కోట్ల రూపాయల నిధులు ఇంకా పెండింగ్‌లో ఉండటంతో, అందుబాటులో ఉన్న అరకొర నిధులను దేనికి వాడాలో తెలియక పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. సర్పంచులు, కార్యదర్శుల మధ్య సమన్వయం లోపించడం వల్ల అనేక గ్రామాల్లో పాలన స్తంభించిపోయింది. ఈ ప్రతిష్టంభనకు తెరపడాలంటే కేవలం ప్రభుత్వ ఆదేశాలు సరిపోవని, ప్రతి గ్రామంలోనూ 'గ్రామ సభ' నిర్వహించి, నిధుల వినియోగంపై పారదర్శకంగా నిర్ణయం తీసుకోవడమే ఏకైక మార్గమని నేతలు అభిప్రాయపడుతున్నారు. లేనిపక్షంలో ఈ నిధుల గొడవ పల్లెల్లో అభివృద్ధిని మరింత వెనక్కి నెట్టే ప్రమాదం ఉంది.

# పెహల్గామ్ ఉగ్రదాడి.. చైనా సాయం కోరిన ఎన్ఐఏ కోర్టు

న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): గత ఏడాది జమ్మూకశ్మీర్‌లోని పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఆ కేసును ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు విచారిస్తున్నది. ఆ ఉగ్రదాడి సమయంలో దొరికిన గోప్రోహీరో 12 బ్లాక్ కెమెరా అంశంలో చైనా సాయాన్ని ఎన్ఐఏ కోర్టు కోరింది. చైనాకు సంబంధించిన న్యాయాధికారులకు ఈ నేపథ్యంలో ఆ కోర్టు ఓ లేఖ రాసింది. గోప్రో హీరో 12 కెమెరా ఎవరు కొన్నారు, ఎవరు వాడారు, దానికి సంబంధించిన టెక్నిక్ రికార్డులు ఇవ్వాలని కోర్టు చైనాను కోరింది.

జమ్మూలోని ఎన్ఐఏ చట్టం ప్రకారం స్పెషల్ జడ్జి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఎన్ఐఏ డీఐజీ సందీప్ చౌదరీ ఈ అంశంలో దరఖాస్తు చేసుకున్నట్లు కోర్టు చెప్పింది. బీఎన్ఎస్ఎస్ చట్టంలోని సెక్షన్ 112 ప్రకారం చైనాలోని సంబంధిత న్యాయాధికారులకు లేఖ రాయాలని కోరినట్లు కోర్టు పేర్కొన్నది. పెహల్గామ్ ఉగ్రదాడి కేసు సమయంలో వివిధ పరికరాలు, ఎలక్ట్రానిక్ డివైస్‌లను సేకరించినట్లు అప్లికేషన్‌లో పేర్కొన్నారు. గోప్రో హీరో 12 బ్లాక్ కెమెరాను పెహల్గామ్ నుంచి సేకరించారు. అయితే ఘటన జరగడానికి ముందు జరిగిన మూమెంట్ గురించి తెలుసుకునేందుకు దాని వివరాలు కావాలని ఎన్ఐఏ కోర్టు చైనాను కోరింది.

గోప్రో కెమెరా ఉత్పత్తిదారుడు ఆ కెమెరాను చైనాలోని ఏఈ గ్రూపునకు సరఫరా చేశారని, దాన్ని చైనాలో డాంగౌన్‌లో 2024 జనవరి 30వ తేదీన యాక్టివేట్ చేసినట్లు తెలిసింది. అయితే ఆ కెమెరాకు చెందిన డౌన్‌స్ట్రీట్ ట్రాన్‌జాక్షన్ డిటేల్స్ కానీ, ఎండ్ యూజర్ రికార్డులు కానీ లేవని తయారీదారుడు చెప్పినట్లు దరఖాస్తులో వెల్లడించారు.

# ఇరాన్ సుప్రీం నేతగా మోజ్తాబా ఎన్నిక

న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): ఇరాన్ కొత్త సుప్రీం నేతగా అయతుల్లా ఖమేనీ కుమారుడు మోజ్తాబా హుసేన్ ఖమేనీ ఎన్నికయ్యారు. ఇజ్రాయిలీ మీడియా ఈ విషయాన్ని పేర్కొన్నది. ఇరాన్‌కు చెందిన నిపుణుల అసెంబ్లీ మోజ్తాబాను ఎన్నుకున్నది. అయతుల్లా అలీ ఖమేనీ వారుసుడిగా మోజ్తాబా కొనసాగనున్నారు. 36 ఏళ్ల పాటు ఇరాన్ సుప్రీం నేతగా కొనసాగిన ఖమేనీ.. గత శనివారం అమెరికా–ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడిలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ దాడిలో ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు, మనువరాలు మృతిచెందారు. గాయపడ్డ ఖమేనీ భార్య మన్సౌరీ ఖోజసేత్ భగేర్జదే రెండు రోజుల తర్వాత ప్రాణాలు విడిచింది.

మొజ్తాబా వయసు 56 ఏళ్లు. తన తండ్రి ఖమేనీ అడుగుజాడల్లో రాజకీయ, మతపరమైన వ్యవస్థలను ఆయన నడిచారు. 1969లో మషాద్‌లో మోజ్తాబా జన్మించారు. అలీ ఖమేనీ రెండో కుమారుడు ఆయన. ఆయనకు అయిదుగురు సోదరులు ఉన్నారు. టెహ్రాన్‌లో ఉన్న అలావి ఉన్నత పాఠశాలలో ఆయన చదువుకున్నారు. ఆ తర్వాత ఖోమ్‌లో మోజ్తాబా మతపరమైన విద్య నేర్చుకున్నారు. మతపరమైన శిక్షణలో ఆయన చాన్నాళ్లుగా కొనసాగుతున్నా.. అయతుల్లా ర్యాంక్‌కు మాత్రం ఇంకా చేరుకోలేదు. ఇరాన్–ఇరాక్ మధ్య యుద్ధం సమయంలో.. హబిబ్ బెటాలియన్‌లో మోజ్తాబా విధులు నిర్వర్తించారు. ఇరాన్ సెక్యూర్టీ, ఇంటెలిజెన్స్‌లో ఉన్న ప్రముఖులతో ఆయనకు సంబంధాలు ఉన్నాయి.

# దంతాల్లో చిప్ పెట్టి.. ట్రాఫిక్ ట్రాక్ చేసి.. ఖమేనీ హత్యకు ఏడాదిగా నిఘా వర్గాల పక్కా ప్లాన్

మొదటి పేజీ తరువాయి

అలాగే పలు చోట్ల వైద్య శిబిరాలు నిర్వహిస్తూ దంతాల్లో రంధ్రాలు, ఖాళీల పూడ్చివేత పేరుతో ట్రాకింగ్ పరికరాలను అమర్చేవారు. అదే విధంగా గ్యాస్ట్రో డాక్టర్ల ద్వారా అధికారులు, ముఖ్య నేతల ఆపరేషన్ల సమయంలో కడుపులో ఇలాంటి పరికరాలే అమర్చే వారు. దీని కారణంగానే ఖమేనీ, అతని కుటుంబం ఆచూకీని వీరు కచ్చితంగా కనుగొన్నారు. అయితే ఈ వాదనను ఎవరూ అధికారికంగా నిర్ధారించ లేదు. అలాగే కోటి మందికి పైగా వినియోగించే ఇరాన్ ప్రార్థన సమయ బడేసాబ్ యాప్‌ను కూడా ఇజ్రాయెల్ నిఘా వర్గాలు హ్యాక్ చేశాయి. అలాగే పలు వెబ్‌సైట్లను, యాప్‌లను హ్యాక్ చేశాయి.

ట్రాఫిక్ కెమెరాల హ్యాకింగ్: ఇరాన్‌లో ఏం జరుగుతున్నదో తెలుసుకునేందుకు ఎన్నో ఏండ్ల క్రితమే ట్రాఫిక్ కెమెరాలను అమెరికా, ఇజ్రాయెల్ నిఘా సంస్థలు హ్యాక్ చేశాయన్న ప్రచారం జరుగుతున్నది. దాని ప్రకారం.. ముఖ్యంగా రాజధాని టెహ్రాన్‌లోని అన్ని ట్రాఫిక్ కెమెరాలు ఈ నిఘా వ్యవస్థల ఆధీనంలోకి వచ్చేశాయి. దీంతో ఖమేనీ ఏ క్షణంలో ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎంతసేపు ఉంటారు లాంటి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునే వారు. ముఖ్యంగా ఖమేనీ కదలికలు ఎక్కువగా ఉండే పాశ్చర్ వీధిపై వీరు నిరంతరం నిఘా ఉంచేవారు. నిజ కాల సమయంలో ట్రాఫిక్ డాటాను ట్రాకింగ్ చేయడం వల్ల శనివారం ఉదయం ఖమేనీ తన కార్యాలయానికి ఏ సమయంలో వస్తారు, ఆయనతో పాటు ఎవరు ఉంటారు అన్న విషయాన్ని మొస్సాద్, సీఐఏ వర్గాలు ముందే పసిగట్టేశాయని రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. ఖమేనీ బాడీగార్డులు తమ వ్యక్తిగత వాహనాలు ఎక్కడ పార్క్ చేస్తున్నారు? వారు ఎక్కడ భోజనం చేస్తున్నారు లాంటి వివరాలు కూడా నిఘా సిబ్బంది లైవ్‌లో తెలుసుకునే వారని తెలిపింది. పాశ్చర్ వీధి సమీపంలో దాదాపు డజన్ మొబైల్ ఫోన్ టవర్లలోని ఒకే ఒక టవర్ భాగాన్ని ఇజ్రాయెల్ ధ్వంసం చేయగలిగిందని, కాల్ చేసినప్పుడు ఫోన్లు బిజీగా అనిపించేలా చేసి ఖమేనీ రక్షణ విభాగాలు హెచ్చరికలు అందుకోకుండా చేసిందని ఒక నివేదిక వెల్లడించింది.

# టీచర్ల జీతాలకు కోత?.. విద్యా కమిషన్ సిఫార్సుపై ప్రభుత్వం క్లారిటీ

న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): విద్యా కమిషన్?పై తెలిసి తెలియక ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు అన్నారు. చాలా మందిని కన్సల్ట్ అయ్యాకే కమిషన్ రిపోర్టు తయారు చేసిందని అన్నారు. విద్యాకమిషన్ కమిషన్ ఇచ్చిన నివేదికను అమల్లోకి తీసుకొస్తామన్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. విద్యా కమిషన్ నివేదికపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. టీచర్ల జీతాల వివాదంపై స్పందిస్తూ సమాజంలోని విద్యార్థులు దారితప్పిపోకుండా వారిని ప్రయోజకులను చేస్తున్న ఉపాధ్యాయుల సేవలకు విలువ కట్టలేమని అన్నారు. ఉపాధ్యాయుల జీతాల అంశాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని చెప్పారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఉన్నారా? సూల్, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఒక్కరైనా ఉన్నారని చెప్పగలరా? అని ప్రతిపక్షాలు చేసిన విమర్శలను కేశవరావు ఖండించారు. కమిషన్ లో విద్యావేత్తలు ఎందుకు లేరని ప్రశ్నించారు.

కమిషన్ సిఫార్సుపై విమర్శలు: ఆకునూరి మురళి కమిషన్ ప్రభుత్వానికి సమర్పించి సిఫార్సుల్లో టీచర్లు, అధ్యాపకుల జీతాల అంశం వివాదాస్పదం అయింది. టీచర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు అధికంగా ఉన్నాయని, వీటిని రాబోయే రోజుల్లో హేతుబద్ధీకరించాలని కమిషన్ అభిప్రాయపడింది. ఈ సిఫార్సుపై ప్రతిపక్షాలు, ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఈ అంశంలో ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా స్పందించిన కేశవరావు జీతాల అంశాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు.



బుధవారం సికింద్రాబాద్ లోని తన నివాసంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న శాసన సభ్యులు పద్మారావు గౌడ్

# కుంభాభిషేక ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఆనం,ఎమ్మెల్యే సుజన

అమరావతి,04 మార్చి (ఇది కద నిజం): ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలిసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆరో తేదీ నుండి ప్రారంభం కానున్న కుంభాభిషేకానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాదాయ శాఖ మంత్రి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మార్చి ఆరో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు జరగనున్న ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలసి మంత్రి ఆనం రాం నారాయణరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

కుంబాభిషేక క్రతువులు జరిగే వివరాలను, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ హరి జవహర్ లాల్ మరియు కమిషనర్ శ్రీ రామచంద్ర మోహన్ మంత్రికి వివరించారు.

పీఠాధిపతులు రాక సందర్భంగా, కుంబాభిషేకం ప్రారంభమయ్యే ప్రదేశమైనా విమాన గోపురంపై జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.

కుంభాభిషేకం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అమ్మవారి దర్శనం ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు.

పరిశీలన అనంతరం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం చైర్మన్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి, కుంభాభిషేకానికి వచ్చే భక్తుల కోసం చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.

మహామండపం & ఇంజనీరింగ్ పనులు: 4వ అంతస్తులోని మహామండపాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న కుంభాభిషేక ఏర్పాట్లు మరియు ఆలయ అభివృద్ధికి సంబంధించిన ఇంజనీరింగ్ పనులను (మాస్టర్ ప్లాన్ పనులు) క్షుణ్ణంగా పరిశీలించారు.

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. అమ్మవారి కరుణాకటాక్షాలు భక్తులపై మరింతగా పెంపొందించేందుకు ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి కుంబాభిషేకం నిర్వహించడం విశేషమని, ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించాలని వైదీ కమిటీని దేవాదాయ శాఖ మంత్రి ఆనం కోరారు



# గుంటూరు పశ్చిమ టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడుగా జొన్నలగడ్డ ఉదయభాను నియామకం పట్ల పలువురు హర్షం...



అమరావతి: గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాలను పశ్చిమ శాసన సభ్యురాలు గల్లా మాధవి ప్రకటించారు. వీటిలో ఒకటైన క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడిగా 49వ డివిజన్ కు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు జొన్నలగడ్డ ఉదయభాను (చింటు) ను నియమించటం జరిగింది. ఈ ప్రాంతం గతంలో గుంటూరు ఒకటో నియోజకవర్గం పరిధిలోకి ఉండేటిది. అప్పట్లో ఉదయభాను నగర,నియోజకవర తెలుగు విద్యార్థి విభాగం మరియు తెలుగు యువతలో కార్యదర్శిగా ఉపాధ్యక్షుడుగా పనిచేయడం జరిగిందనీ, మంచి వ్యక్తికి ఉపవాస దీక్షలలో పదవి ఇవ్వడం, తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన క్రిస్టియన్ సెల్ లో ఉదయభానుని నియమించడం పట్ల నియోజకవర్గంలోని చర్చి పాస్టర్లు, చర్చి ఫాదర్లు మరియు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ దళిత క్రిస్టియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్ర హోనక్ బెంజిమెన్ హర్షం వ్యక్తం చేశారు. ఫాదర్లు, పాస్టర్లతో సన్నిహిత సంబంధాలతో వారికి చేదోడు వాదోడుగా ఉంటాడని, పేద క్రిస్టియన్ వర్గాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే కార్యక్రమాలు చేయాలని టిడిపి సీనియర్ రాష్ట్ర నాయకుడు సిరిపురపు శ్రీధర్ మరియు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ అధ్యక్షులు కె.జోసఫ్ ఆశాభావంతో వ్యక్తం చేశారు. ఈ పదవి నియామాకానికి సహకరించిన శాసనసభ్యురాలు గల్లా మాధవికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాసుపల్లి ఇంటికి జగన్

- ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే గణేశ్ కుమార్
- నూతన వధూవరులు సాకేత్, శ్రావణి దంపతులకు ఆశీర్వాదాలు
- దక్షిణ నేతలతో మాటామంతి
- భవిష్యత్తు వైసిపిదేనన్న జగన్
- ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

విశాఖ దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటిని సందర్శించారు. ముందుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. మహిళలు హారతులిచ్చి పూలాభిషేకం చేశారు. జై జగన్.. సీఎం అంటూ వాసుపల్లి నివాసం వద్ద అశేష జనవాహిని కి జగన్మోహన్ రెడ్డి అభివాదాలు తెలిపారు. ముందుగా ఇటీవల వివాహం చేసుకున్న వాసుపల్లి రెండో కుమారుడు సాకేత్ , శ్రావణి లను ఆయన ఆశీర్వదించారు. వాసుపల్లి కుటుంబ సభ్యులతో ఫోటో దిగారు. అనంతరం వైసీపీ నేతలతో ఆయన మాట మంతి తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పై స్పందించి, ప్రజల తరఫున పోరాటం చేయాలని పేర్కొన్నారు.

చివరగా మనం ప్రజల మంచి కోసమే పోరాటం చేయాలని అన్నారు.

ఈ విషయంలో ఎటువంటి రాజి పడవద్దు అని చెప్పారు.

అలాగే పార్టీ బలోపేతానికి కూడా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించాలన్నారు.

కార్యకర్తలు అందరిని కలుపుకొని వెళ్లాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం నియంతత్వ పోకడలకు శ్రీకారం చుట్టిందని, పార్టీ నేతలపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ, బెదిరింపులకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు.

ఎవరు అధైర్య పడవద్దు అని చెప్పారు. భవిష్యత్తు వైసిపిదే అని ధీమా వ్యక్తం చేశారు.

ప్రతి ఒక్కరు ప్రజలతో మమేకమవుతూ, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ కన్నబాబు, అనకాపల్లి మాజీ ఎంపీ సత్యవతి,

మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, ఎమ్మెల్సీ కోలా గురువులు , మాజీ ఎమ్మెల్యేలు ధర్మాన



ప్రసాదరెడ్డి, గొల్ల బాబురావు, తైనాల విజయ్ కుమార్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, వైయస్సార్సీపీ నేతలు పేడాడ రమణకుమారి, ఆల్ఫా కృష్ణ, కార్పొరేటర్లు, దక్షిణ వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# టీచర్ల జీతాలకు కోత?..

## విద్యా కమిషన్ సిఫార్సుపై ప్రభుత్వం క్లారిటీ



న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): విద్యా కమిషన్?పై తెలిసి తెలియక ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు అన్నారు. చాలా మందిని కన్సల్ట్ అయ్యాకే కమిషన్ రిపోర్టు తయారు చేసిందని అన్నారు. విద్యాకమిషన్ కమిషన్ ఇచ్చిన నివేదికను అమల్లోకి తీసుకొస్తామన్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. విద్యా కమిషన్ నివేదికపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. టీచర్ల జీతాల వివాదంపై స్పందిస్తూ సమాజంలోని విద్యార్థులు దారిప్పిపోకుండా వారిని ప్రయోజకులను చేస్తున్న ఉపాధ్యాయుల సేవలకు విలువ కట్టలేమని అన్నారు. ఉపాధ్యాయుల జీతాల అంశాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని చెప్పారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఉన్నారా? సూల్, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఒక్కరైనా ఉన్నారని చెప్పగలరా? అని ప్రతిపక్షాలు చేసిన విమర్శలను కేశవరావు ఖండించారు. కమిషన్ లో విద్యావేత్తలు ఎందుకు లేరని ప్రశ్నించారు.

కమిషన్ సిఫార్సుపై విమర్శలు: ఆకునూరి మురళి కమిషన్ ప్రభుత్వానికి సమర్పించి సిఫార్సుల్లో టీచర్లు, అధ్యాపకుల జీతాల అంశం వివాదాస్పదం అయింది. టీచర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు అధికంగా ఉన్నాయని, వీటిని రాబోయే రోజుల్లో హేతుబద్ధీకరించాలని కమిషన్ అభిప్రాయపడింది. ఈ సిఫార్సుపై ప్రతిపక్షాలు, ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఈ అంశంలో ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా స్పందించిన కేశవరావు జీతాల అంశాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు.

# 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ



న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన: దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.

సమస్యలు: ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు.. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15-20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.

# విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం



న్యూస్ డెస్క్, 04 మార్చి (ఇది కద నిజం): ఏపీ శాసనసభలో విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లును హోంమంత్రి వంగలపూడి అనిత ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ అగ్నిప్రమాద నివారణ చర్యలకు సంబంధించిన చట్టంలో మార్పులు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఆధునిక భవన నిర్మాణాలు, బహుళ అంతస్తుల భవనాలు రావటంతో మార్పులు అవసరమైనట్లు చెప్పారు. ఈ సవరణ ద్వారా భవన నిర్మాణ అనుమతులను జాతీయ నిబంధనల మేరకు సవరించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అగ్నిమాపక పరికరాలు లేని భవనాలపై జరిమానాలను భారీగా పెంచుతున్నట్లు తెలిపారు. నిర్దేశిత కాలపరిమితి ప్రకారం అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, అగ్నిమాపక పరికరాల ఆధునీకరణకు ప్రాధాన్యం ఇచ్చేలా చట్టంలో సవరణ చేసినట్లు హోంమంత్రి స్పష్టం చేశారు.

వాణిజ్య, పారిశ్రామిక, నివాస భవనాలకు ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి: వాణిజ్య, పారిశ్రామిక, నివాస భవనాలకు ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి చేస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. బహుళ అంతస్తుల భవనాల్లో అత్యవసర మార్గాలు, అగ్నిమాపక పరికరాలతో పాటు తగిన సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అనిత పేర్కొన్నారు. సిబ్బందికి నిరంతర శిక్షణ ఇవ్వడం, ఆధునిక రక్షణ విధానాలపై అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. భవన నిర్మాణ అనుమతులు 21 నుంచి 30 రోజుల్లో మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే భవన ప్రాంగణాన్ని సీజ్ చేసే చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత హెచ్చరించారు.




## పావలా శ్యామలకు అల్లు భరోసా


### ప్రతి నెలా ఆర్థిక సాయం ప్రకటించిన ఐకాన్ స్టార్



టాలీవుడ్ సీనియర్ నటి పావలా శ్యామల ప్రస్తుతం ఎదుర్కొంటున్న కష్టాల గురించి తెలుసుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ఆమెకు అండగా నిలిచి తన గొప్ప మనసు చాటుకున్నారు. గత కొంతకాలంగా వృద్ధాప్య భారంతో పాటు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆమె, ప్రస్తుతం సికిందరాబాద్‌లోని ఆర్కే ఫౌండేషన్ ఆశ్రమంలో తన కుమార్తెతో కలిసి ఉంటున్నారు. వీరిద్దరి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, కనీసం మందులు కొనుక్కోవడానికి కూడా డబ్బులు లేని స్థితిలో ఉన్నారని తెలుసుకున్న బన్నీ, వెంటనే స్పందించి వారికి భరోసానిచ్చారు.

కేవలం ఒక్కసారి సాయం చేసి వదిలేయకుండా, పావలా శ్యామల కుటుంబానికి శాశ్వత పరిష్కారం చూపాలని అల్లు అర్జున్ నిర్ణయించుకున్నారు. వారి నిత్యవసరాలు, వైద్య ఖర్చుల నిమిత్తం ప్రతి నెలా 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందేలా గట్టి ఏర్పాటు చేశారు. గతంలో పలువురు సినీ ప్రముఖులు ఆమెకు అండగా నిలిచినప్పటికీ, బన్నీ ఇలా ప్రతి నెలా క్రమం తప్పకుండా సాయం చేస్తానని ముందుకు రావడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక కష్టాల్లో ఉన్న సీనియర్ నటిని ఆదుకోవడానికి బన్నీ చూపిన ఈ చొరవను చూసి నెటిజన్లు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. నిజమైన హీరో అనిపించుకున్నారంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

## పెళ్లి తర్వాత ఊహించని ట్విస్ట్ ఇచ్చిన విజయ్



టాలీవుడ్ మోస్ట్ ఫేవరెట్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లి తర్వాత కూడా నిత్యం వార్తల్లో నిలుస్తూ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. ఫిబ్రవరి 26న ఒక్కటైన ఈ జంట, తాజాగా తమ ప్రేమ కథలోని అసలు సీక్రెట్‌ను బయటపెట్టారు. చాలా కాలం పాటు తమ రిలేషన్‌షిప్‌ను సీక్రెట్‌గా ఉంచిన ఈ జంట, పెళ్లి తర్వాత మొదటిసారి తమ ప్రేమ ప్రయాణం గురించి నోరు విప్పారు. విజయ్ దేవరకొండ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "మా మొదటి సినిమా 'గీత గోవిందం' చేస్తున్నప్పుడు మేము కేవలం కలిసి పనిచేసే కోస్టార్స్ మాత్రమే. ఆ తర్వాత నెమ్మదిగా మంచి స్నేహితులమయ్యాము. మా రెండో సినిమా 'డియర్ కామ్రేడ్' షూటింగ్ సమయంలో మా మధ్య ప్రేమ చిగురించింది.


అయితే అందరూ అనుకున్నట్టు నేను కాకుండా, రష్మికనే నాకు మొదట ప్రపోజ్ చేసింది" అని బాంబు పేల్చారు. విజయ్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. రష్మికనే ముందుగా ప్రపోజ్ చేసిందన్న విషయం తెలిసి ఫ్యాన్స్ అంతా షాక్ అవుతున్నారు. అంతా విజయ్ ప్రపోజ్ చేసాడనుకుంటే.. మొత్తానికి రష్మిక ట్విస్ట్ ఇచ్చిందని పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఈ ప్రపోజల్ మ్యాటర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కాగా.. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న మూడో సినిమా 'రణబాలి'. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కాకముందే వీరు వివాహ బంధంలోకి అడుగుపెట్టడం విశేషం. ఇక నిన్ననే విజయ్ తన సొంత ఊరిలో సత్యనారాయణ వ్రతం చేసుకుని, అభిమానులకు విందు భోజనం వడ్డించిన సంగతి తెలిసిందే. బుధవారం ఘనంగా.. వీరిద్దరి రిసెప్షన్ వేడుక జరిగింది. ఇక ఈవెంట్‌లో సినీ సెలబ్రిటీలతో పాటు, రాజకీయ నాయకులు కూడా పాల్గొన్నారు.

## యుద్ధం ఎఫెక్ట్

## 'టాక్సిక్' విడుదల వాయిదా

కన్నడ స్టార్ హీరో యష్ అభిమానులకు ఇది కాస్త నిరాశ కలిగించే వార్తే అని చెప్పాలి. 'కేజీఎఫ్' సిరీస్ తర్వాత దాదాపు నాలుగేళ్ల గ్యాప్ తీసుకుని యష్ నటిస్తున్న భారీ చిత్రం 'టాక్సిక్' విడుదల వాయిదా పడింది. అసలు ప్లాన్ ప్రకారం, ఈ సినిమాను మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ భావించారు. కానీ ప్రస్తుతం మిడిల్ ఈస్ట్‌లో ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఈ సినిమాను జూన్ నెలకు వాయిదా వేస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించి సినీ ప్రియులకు షాకిచ్చారు. "టాక్సిక్ సినిమాను కేవలం మన దేశంలోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియన్స్ కోసం కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించాం. ఎన్నో ఏళ్ల కష్టాన్ని మార్చి 19న మీకు చూపించాలనుకున్నాం. కానీ ప్రస్తుతం మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న యుద్ధం వల్ల మా గ్లోబల్ రిలీజ్ ప్లాన్స్‌కు ఇబ్బంది కలిగేలా ఉంది. అందుకే మా భాగస్వాములు, ప్రేక్షకుల శ్రేయస్సు కోరి ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నాం. జూన్ నాటికి పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయని ఆశిస్తున్నాం. మీ అవగాహన, సహనానికి మేము మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మీ నిరంతర, ప్రేమ, మద్దతు కోసం ఎదురుచూస్తున్నాము. 'టాక్సిక్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినిమాల్లో ఇంగ్లీష్, భారతీయ భాషల్లో జూన్ 4 2026న విడుదల కానుంది. సినిమాల్లో కలుద్దాం" అని చిత్ర యూనిట్ ఒక ప్రకటనలో పేర్కొంది.కాగా.. యష్ ఈ సినిమాకు యాక్టర్‌గానే కాకుండా కో-ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని తీసిన సినిమా కావడంతో, విదేశాల్లో పరిస్థితులు బాగోలేనప్పుడు రిస్క్ తీసుకోవడం ఇష్టం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 'కేజీఎఫ్' తర్వాత యష్ నుండి వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో యష్‌తో పాటు కియారా అద్వానీ, నయనతార, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి ప్రధాన పాత్రలో కనిపించబోతున్నారు.




## సినిమాగా 'గేమ్ ఆఫ్ థ్రోన్స్'




ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఫాంటసీ డ్రామా 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' ఇప్పుడు వెండితెరపైకి వచ్చేందుకు సిద్ధమవుతోంది. వెస్టెరోస్ ప్రపంచాన్ని థియేటర్లలో ఆవిష్కరించేందుకు వార్నర్ బ్రదర్స్ అధికారికంగా పనులు మొదలుపెట్టినట్లు సమాచారం. ఈ ఫ్రాంచైజీలో రాబోయే మొట్టమొదటి సినిమాగా 'ఏగాన్ కాంక్వెస్ట్' పట్టాలెక్కనున్నట్లు సమాచారం. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' కథకు సుమారు 300 ఏళ్ల ముందు జరిగిన పరిణామాల ఆధారంగా ఈ చిత్రం రూపొందనుంది. టార్గేరియన్ వంశానికి చెందిన ఏగాన్ 1 తన సోదరీమణులు మరియు శక్తివంతమైన డ్రాగన్ల సహాయంతో ఏడు రాజ్యాలను ఎలా జయించి, వాటన్నింటినీ ఏకం చేసి సింహాసనాన్ని దక్కించుకున్నాడనే కథాంశంతో ఈ సినిమా సాగనుంది.

ఈ భారీ ప్రాజెక్టు కోసం 'హౌస్ ఆఫ్ కార్డ్స్' మరియు 'అండర్' వంటి అద్భుతమైన సిరీస్‌లకు పనిచేసిన రచయిత బ్యూ విల్లిమోన్ స్క్రీన్ ప్లే అందించబోతున్నాడు. దీనిని 'డ్యూన్' తరహాలో అత్యంత భారీ విజువల్స్ మరియు భారీ బడ్జెట్‌తో ఒక సినిమాటిక్ వండర్‌గా తీర్చిదిద్దాలని మేకర్స్ భావిస్తున్నారు. నిజానికి ఏగాన్ కాంక్వెస్ట్‌పై హెచ్‌బిఓ ఒక టీవీ సిరీస్‌ను కూడా ప్లాన్ చేసినప్పటికీ, వార్నర్ బ్రదర్స్ దీనిని ప్రత్యేకంగా థియేటర్ల కోసమే ఫీచర్ ఫిల్మ్‌గా నిర్మిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే నటీనటుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుందని తెలుస్తోంది.